రమ్యాగ్రౌండ్‌కు మంచి రోజులు..!

- ప్రహరీ పునర్నిర్మాణానికి అధికారుల నిర్ణయం
- త్వరలో పనులు ప్రారంభం
- గ్రౌండ్ మధ్యలో పాఠశాల నిర్మాణానికి చర్యలు

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): సెటిలర్స్‌కు అడ్డాగా ఉన్న కేపీహెచ్‌బీ రమ్యాగ్రౌండ్‌కు నలభై ఏళ్ల తర్వాత మంచి రోజులు రానున్నాయి. కాలనీ ఆవిర్భావ సమయంలో గ్రౌండ్ చుట్టూ నిర్మించిన ప్రహరీ కొంతకాలంగా కూలుతూ వస్తోంది. స్పందించిన ఎమ్మెల్యే కృష్ణారావు 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు రూ.కోటి నిధులు కేటాయించి పనులకు శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత ప్రభుత్వం మారడంతో పనులు ప్రారంభం కాలేదు. తాజాగా అవే నిధులతో పనులు ప్రారంభించేందుకు జీహెచ్‌ఎంసీ మూసాపేట సర్కిల్ ఇంజనీరింగ్ అధికారులు కసరత్తు చేస్తున్నారు. అలాగే, గ్రౌండ్ మధ్యలో సీఎస్ఆర్ నిధులతో నందమూరి తారకరామారావు ప్రభుత్వ ఉన్నత పాఠశాలను నిర్మించేందుకు కూడా సిద్ధంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు.



గ్రౌండ్‌లో ఆడుకుంటున్న స్థానికులు

ప్రహరీ నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్..

ఒకప్పుడు నిరుపేదలకు నివాసంగా ఉన్న కేపీహెచ్‌బీ ఇప్పుడు హైదరాబాద్‌లోనే అత్యంత ఖరీదైన ప్రాంతంగా మారిన విషయం తెలిసిందే. కేపీహెచ్‌బీ మూడో ఫేజ్‌లోని రమ్యాగ్రౌండ్ సమీపంలో 2,500 కుటుంబాలు ఉన్నాయి. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని అప్పటి పాలకులు 2.72 ఎకరాల స్థలాన్ని రమ్యాగ్రౌండ్‌కు కేటాయించారు. ప్రస్తుతం ఆ గ్రౌండ్ ప్రహరీ కూలిపోతోంది. దీంతో గ్రౌండ్ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. అక్కడ వాచ్‌మెన్ ఉన్నా ప్రయోజనం లేకుండా పోయింది. ఈ క్రమంలో గతంలో కేటాయించిన నిధులను తాజాగా విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు. దీంతో రమ్యాగ్రౌండ్ రూపురేఖలు మారనున్నాయి. సుమారు 1.5 ఎకరాల చుట్టూ ప్రహరీ నిర్మించనున్నారు. అదే విధంగా గ్రౌండ్ మధ్యలో అత్యాధునిక వసతులతో నందమూరి తారకరామారావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను నిర్మించేందుకు కేపీహెచ్‌బీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు రూ.కోటి కేటాయించారు. గ్రౌండ్ మధ్యలో కొంత స్థలాన్ని విద్యాశాఖకు కేటాయించాలని ఎమ్మెల్యే, కార్పొరేటర్ ఇటీవల కలెక్టర్‌ను కలిసి విన్నవించారు. విద్యాశాఖకు స్థలం కేటాయిస్తే స్కూల్ నిర్మించేందుకు సిద్ధంగా ఉన్నామని కలెక్టర్‌కు వారు విన్నవించారు. స్పందించిన కలెక్టర్ స్కూల్‌కు స్థలాన్ని కేటాయించేందుకు కృషి చేస్తానని చెప్పారు. ప్రహరీతో పాటు వాకింగ్ ట్రాక్‌ను కూడా పునర్నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రహరీ పూర్తయితే క్రీడాకారులతో పాటు శివశక్తి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే ఆధ్యాత్మిక ఉత్సవాలకు ఎటువంటి ఇబ్బంది ఉండదు. అలాగే, గ్రౌండ్‌కు మూడు వైపులా ఉండే నివాసితులకు భద్రత, భరోసా లభిస్తుందని స్థానికులు అంటున్నారు.



రమ్యాగ్రౌండ్ ప్రధాన ముఖద్వారం



కూలిన రమ్యాగ్రౌండ్ ప్రహరీ

వారంలో పనులు ప్రారంభిస్తాం

రమ్యాగ్రౌండ్ ప్రహరీ కూలిపోతుండడంతో 2023లో రూ.కోటి నిధులు కేటాయించాం. ప్రహరీతో పాటు మరో రెండు పనులకు గతంలోనే శంకుస్థాపనలు పూర్తయ్యాయి. తాజాగా ప్రహరీ నిర్మాణ పనులు చేపట్టాలని నిర్ణయించాం. ఇప్పటికే దీనిపై కసరత్తు చేశాం. వారం, పది రోజుల్లో రమ్యాగ్రౌండ్ ప్రహరీ పనులు ప్రారంభిస్తాం.

- రమేష్, ఈఈ, జీహెచ్‌ఎంసీ మూసాపేట సర్కిల్



విద్యార్థులకు ఆల్బెండజోల్ మందులు వేస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్, వైద్య సిబ్బంది

నులిపురుగుల నివారణ మాత్రలు తప్పనిసరి

- కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్‌గౌడ్

హైదర్‌నగర్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): నులిపురుగులతో పిల్లల్లో శారీరక, మానసిక అభివృద్ధి తగ్గుతుందని, అందుకే 19ఏళ్ల లోపు పిల్లలందరూ తప్పనిసరిగా నులిపురుగు నివారణ మాత్రలు వేసుకోవాలని కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్‌గౌడ్ సూచించారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా సోమవారం ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, నులిపురుగులు చాలా ప్రమాదకరమైనవని, పిల్లలు అపరిశుభ్రమైన ప్రదేశాల్లో ఎక్కువగా ఆటలు ఆడటం, మలవిసర్జన చేయడం ద్వారా నులి పురుగులు వ్యాప్తి చెందే అవకాశాలు ఉన్నాయని అన్నారు. నులి పురుగుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. భోజనం చేసే ముందు తప్పకుండా చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, పరిశుభ్రమైన నీటిని తాగాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, పోశెట్టిగౌడ్, శ్రీనివాస్, వైద్యులు మౌనిక, కృష్ణవేణి, సంతోషి, రాజ్యలక్ష్మి, శశిరేఖ, ఉపాధ్యాయులు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.



ఆదిత్య నగర్‌లో స్థానికులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు

మురుగునీటి పారుదలకు చర్యలు

- కార్పొరేటర్ శ్రీనివాసరావు

హైదర్‌నగర్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): మురుగునీటి పారుదలకు చర్యలు తీసుకుంటామని హైదర్‌నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు అన్నారు. డివిజన్‌లోని ఆదిత్యనగర్‌లో సోమవారం ఆయన పర్యటించారు. భారీ వర్షాలకు డ్రైనేజీ నీరు రోడ్డుపై నిలుస్తుందని కాలనీవాసులు కార్పొరేటర్‌కు వివరించారు. స్పందించిన ఆయన వీలైనంత త్వరలో సమస్యను పరిష్కరిస్తామని హామీనిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రథమ ధ్యేయమని ఆయన అన్నారు. కాలనీలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని కాలనీవాసులకు కార్పొరేటర్ శ్రీనివాసరావు సూచించారు. కార్యక్రమంలో వాటర్‌వర్క్స్ మేనేజర్ ప్రియాంక, డ్రైనేజీ సూపర్‌వైజర్ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.



నాగలింగేశ్వరస్వామి దర్శనానికి వచ్చిన ఎర్రబెల్లి సతీష్‌రావు

నాగలింగేశ్వర స్వామికి రుద్రాభిషేకం

హైదర్‌నగర్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): శ్రావణ మాసం మూడో సోమవారాన్ని పురస్కరించుకుని ఆల్విన్‌కాలనీ డివిజన్ దత్తాత్రేయ కాలనీలో నాగలింగేశ్వరస్వామి ఆలయంలో పూజారులు రుద్రాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నాగభూషణం, శ్రీనివాస్, యాదగిరి, దేవేందర్, యాదగిరి, రామకృష్ణ, నాగార్జున, కరుణాకర్‌రెడ్డి, పార్టీ నాయకులు కల్యాణ్, సాయిగౌడ్, మాధవరెడ్డి, రాజు, మున్నీర్, శ్రీకాంత్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



బిందేశ్వర్ ప్రసాద్ మండల్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీసీ నాయకులు

బిందేశ్వర్ ప్రసాద్ మండల్‌కు నివాళి

గచ్చిబౌలి, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): కేంద్ర బీసీ కమిషన్ మాజీ చైర్మన్ బిందేశ్వర్‌ప్రసాద్ మండల్ జయంతి వారోత్సవాలను శేరిలింగంపల్లి బీసీ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బీసీ నాయకుడు బేరి రామచంద్రయాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ నేత జగదీశ్వర్‌గౌడ్, ఎంబీసీ చైర్మన్ జైపాల్, కార్పొరేటర్ నాగేందర్‌యాదవ్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీసీల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషిని వారు అభినందించారు. ఆయన చూపిన బాటలో యువత నడుచుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాదాపూర్, మియాపూర్, హఫీజ్‌పేట, చందానగర్ డివిజన్ల బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు

ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఎగరేయాలి

గచ్చిబౌలి, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాలు ఎగరవేయాలని బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి కోరారు. మసీద్‌బండ కార్యాలయంలో బీజేపీ కన్వీనర్ రాఘవేందర్‌రావు అధ్యక్షతన సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున జాతీయ జెండాను ఎగురవేయాలని కార్యకర్తలు, నాయకులకు సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్ పాల్గొన్నారు.

దోమల నివారణకు స్పెషల్ డ్రైవ్

కుత్బుల్లాపూర్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): దోమలు వృద్ధి చెందకుండా యాంటీ లార్వా ఆపరేషన్లు నిర్వహిస్తున్నట్టు గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్ మల్లారెడ్డి తెలిపారు. సోమవారం చింతల్, సూరారం డివిజన్‌లలో నిర్వహించిన యాంటీ లార్వా ఆపరేషన్ స్పెషల్ డ్రైవ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ నీరు నిల్వ లేకుండా చూడాలని సూచించారు. ప్రతీ సోమవారం ఇండ్ల పరిసరాలలో వాటర్ ట్యాంక్‌లు, నీటి నిల్వ ప్రాంతాల్లో నివారణ మందులను చల్లిస్తున్నామని ఉప కమిషనర్ మల్లారెడ్డి తెలిపారు.

దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలి

- కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్‌పల్లి, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆకాంక్షించారు. పారాస్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో దివ్యాంగులకు నిర్వహించిన పోటీల్లో బాలాజీనగర్‌కు చెందిన విద్యార్థులు పవన్‌కల్యాణ్, ప్రేమ్‌కుమార్, సురేందర్‌లు పరుగుపందెంలో వెండి, కాంస్య పతకాలు సాధించారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారికి కృష్ణారావు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దివ్యాంగులనైప్పటికీ మనోధైర్యంతో పోటీల్లో పాల్గొని పతకాలు సాధించడం గొప్ప విషయమని కొనియాడారు. క్రీడాకారుల కోసం కూకట్‌పల్లిలో ఇండోర్ కోర్టులు, పలు ఆట స్థలాలు ఏర్పాటు చేశామని చెప్పారు. క్రీడాకారులు వాటిని సద్వినియోగం చేసుకుని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని అన్నారు. చదువుల్లోనూ బాగా రాణించి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఎమ్మెల్యే విద్యార్థులకు సూచించారు.



విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత..

ఫతేనగర్ డివిజన్‌కు చెందిన కోవురు రాజేశ్‌కుమార్‌కు మంజూరైన రూ.3లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కృష్ణారావు అందజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ సీఎంఆర్ఎఫ్ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- కూకట్‌పల్లి జడ్సీ అపూర్వ్ చౌహాన్

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ్‌చౌహాన్ అధికారులను ఆదేశించారు. జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 20 ఫిర్యాదులు అందాయి. అనంతరం అధికారులతో జడ్సీ సమావేశం నిర్వహించారు. ప్రజావాణిలో సమస్యలు పునరావృతం కాకుండా చూడాలని, పునరావృతమయ్యే ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన సమస్యలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి సంబంధిత విభాగాలకు బదిలీ చేశారు. అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

జడ్సీకి వినతి..

అల్లాపూర్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): మూసాపేట డివిజన్ మోతీనగర్ పరిధిలోని కబీర్‌నగర్ నాలా సమస్యను పరిష్కరించాలని కోరుతూ జడ్సీ కార్యాలయంలో కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ్‌చౌహాన్‌కు కాంగ్రెస్ నేత గోపిశెట్టి రాఘవేంద్ర సోమవారం వినతిపత్రం అందజేశారు. రాబోవు గణేష్ ఉత్సవాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చెట్ల కొమ్మల తొలగింపు, విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఆయన వెంట సచిన్, ఆనంద రెడ్డి, బాబిముదిరాజ్, మహేష్ యాదవ్, సాత్విక్ తదితరులు ఉన్నారు.



కూకట్‌పల్లి జడ్సీకి వినతిపత్రాన్ని అందజేస్తున్న కాంగ్రెస్ నేత రాఘవేంద్ర

కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనుల్లో వేగం పెంచండి

- కార్పొరేటర్ నర్సింహ యాదవ్

కూకట్‌పల్లి, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనుల్లో వేగం పెంచి త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఓల్డ్‌బోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ అధికారులకు సూచించారు. సోమవారం సిండికేట్ కాలనీలో జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి కార్పొరేటర్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రాధాన్యత క్రమంలో కాలనీలోని అన్ని సమస్యలు పరిష్కరిస్తామన్నారు. కాలనీలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకరాఆవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ ఆశ, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మహేందర్‌రెడ్డిని సత్కరిస్తున్న కార్పొరేటర్ నర్సింహ యాదవ్

మహేందర్‌కు సన్మానం..

ఓల్డుబోయినపల్లికి చెందిన గుర్రం మహేందర్‌రెడ్డి జింఖానా గ్రౌండ్‌లో 3 కిలో మీటర్ల వాకింగ్‌లో బంగారు పతకం సాధించారు. ఈ సందర్భంగా ఆయనను కార్పొరేటర్ నర్సింహ యాదవ్ సోమవారం అభినందించి సత్కరించారు. ఆరోగ్యంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ వాకింగ్, రన్నింగ్, యోగా చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జంగయ్య, పెంటయ్య, యాదగిరి, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు కిరణ్‌కుమార్, సిద్ధిరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో అగ్రగామిగా శేరిలింగంపల్లి

- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

గచ్చిబౌలి, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. సోమవారం కొండాపూర్ డివిజన్‌లో రూ.24 కోట్లతో చేపట్టనున్న సీసీ రోడ్లు, వరద నీటి కాల్వల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి సహకరిస్తున్నారని, ఫ్లైఓవర్లు, లింకురోడ్ల నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయన్నారు. ప్రజలకు మౌలిక వసతుల కల్పన కోసం సీఎం రేవంత్‌రెడ్డి పరితపిస్తున్నారని, ప్రజలకు సుఖవంతమైన ప్రయాణం కోసం సీసీ రోడ్లు, వీధి దీపాలు వంటి సౌకర్యాలకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. పాపిరెడ్డికాలనీ, ఇంద్రానగర్, సుదర్శన్ కాలనీ, భాగ్యలక్ష్మి కాలనీలలో సీసీ రోడ్ల పనులు చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. కొండాపూర్ రాజరాజేశ్వరి కాలనీ, ఓయూకాలనీ, పార్క్ అవెన్యూ, హనీఫ్‌కాలనీ, ప్రేమ్‌నగర్ ఏ,బీ బ్లాక్స్, గచ్చిబౌలి, దుర్గంచెరువు గేటు వద్ద సాయినగర్, శిల్పాగార్డెన్ రోడ్డు, మారుతీనగర్, మసీద్‌బండలో పనులను ఎమ్మెల్యే గాంధీ ప్రారంభించారు.



వెంకట్‌రెడ్డికాలనీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు నాగేందర్‌యాదవ్, హమీద్‌పటేల్

పేదలకు వరం సీఎంఆర్ఎఫ్: కూన

షాపూర్‌నగర్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం లాంటిదని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. షాపూర్‌నగర్‌లోని తన నివాసంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అనారోగ్య పరిస్థితులతో ఆస్పత్రిలో చికిత్స పొందిన నిరుపేద ప్రజలు సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సీఎంఆర్ఎఫ్ పేదలకు కొండంత భరోసాగా మారిందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలుస్తోందని ఆయన కొనియాడారు. వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర్ నర్సింహా ఆధ్వర్యంలో పేదలకు కార్పొరేట్ వైద్యం అందిస్తున్నారని చెప్పారు. ప్రజా సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి చెక్కులు అందేలా తాను కృషి చేస్తానని చెప్పారు. నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, నియోజకవర్గ అభివృద్ధియే ప్రథమ ధ్యేయమని ఆయన అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమాట 37, వంకాయ 23, బెండకాయ 40, పచ్చిమిర్చి 45, బజ్జీమిర్చి 55, కాకరకాయ 26, బీరకాయ 26, క్యాబేజీ 13, బీన్స్ 60, క్యారెట్ 41, గోబిపువ్వు 20, దొండకాయ 23, చిక్కుడుకాయ 55, గోరుచిక్కుడు 28, బీట్‌రూట్ 28, క్యాప్సికం 45, ఆలుగడ్డ 23, కీర 23, దోసకాయ 13, సొరకాయ 15, పొట్లకాయ 18, కంద 45, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 22, మామిడికాయ 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 33, ముల్లంగి 6-8, చిలగడదుంప 35, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 16-20, మునగకాయలు 5-6, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 160, అల్లం 100, వెల్లుల్లి 160, చింతపండు 160, పండుమిర్చి 80, ఉసిరి 90, కరివేపాకు 60, పర్వల్ రూ.60, పల్లికాయ 65, లోబా 23, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు మంగళవారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

అగ్ని ప్రమాదం.. తప్పిన ముప్పు

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ మూడోఫేజ్‌లోని ఎంఐజీ బ్లాక్‌లో సోమవారం మధ్యాహ్నం విద్యుత్ మీటర్ నుంచి మంటలు చెలరేగాయి. దీంతో ఒక్కసారిగా ఆ ప్రాంతంలో ఉన్న వారు బయటకు పరుగులు తీశారు. అప్రమత్తమైన సిబ్బంది అగ్నిమాపక యంత్రం ద్వారా డ్రై పౌడర్ స్ప్రే చేసి మంటలను ఆర్పివేశారు. ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

వ్యక్తి మెడపై కత్తితో దాడి చేసిన యువకుడి అరెస్ట్

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): లవర్ విషయంలో బతావల్ బర్ధన్ మెడపై బ్లేడ్‌తో కోసి పరారైన యువకుడిని సోమవారం కూకట్‌పల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. మూసాపేట్ జనతానగర్‌లో బతవల్ బర్ధన్ మెడపై భాస్కర్ అలియాస్ బోస్ బ్లేడ్‌తో గాయపరిచిన విషయం తెలిసిందే. ఈ కేసును పోలీసులు సీరియస్‌గా తీసుకున్నారు. నిజాంపేట్‌లో ఉండే ఆయన నివాసానికి వెళ్లి భాస్కర్‌ను సోమవారం పోలీసులు అరెస్ట్ చేశారు. తన లవర్‌తో బర్ధన్ సన్నిహితంగా ఉండడాన్ని తట్టుకోలేక ఆక్రోశంలో బ్లేడ్‌తో అతని మెడను కోసినట్లు పోలీసుల విచారణలో చేసిన తప్పును ఒప్పుకున్నాడు. నిందితుడిని కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించినట్టు ఎస్‌హెచ్‌ఓ కేవీ సుబ్బారావు తెలిపారు. ప్రస్తుతం బర్ధన్ ఆరోగ్య పరిస్థితి బాగానే ఉందని పోలీసులు చెప్పారు.

గంజాయి మొక్కను పెంచుతున్న వ్యక్తి అరెస్ట్

నిజాంపేట్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): నిషేధిత గంజాయి మొక్కను ఇంటి ఆవరణలో పెంచుతున్న వ్యక్తిపై బాచుపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. బాచుపల్లి రాజీవ్‌గాంధీనగర్‌కు చెందిన మోంచజ్యోతి బోనియా (43) గంజాయి తాగడానికి అలవాటు పడ్డాడు. గంజాయి మొక్కను తన ఇంటి ఆవరణలోనే పెంచి దానిని సేవిస్తున్నాడు. స్థానికుల ఫిర్యాదు మేరకు బోనియా ఇంటికి వెళ్లి ఆరడుగుల గంజాయి మొక్కను స్వాధీనం చేసుకోవడంతో పాటు అతడిని అరెస్టు చేసినట్టు బాచుపల్లి పోలీసులు తెలిపారు.

'డ్రైనేజీ పనులు త్వరగా పూర్తిచేయండి'

జీడిమెట్ల, ఆగస్టు11 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ సుభాష్‌నగర్ డివిజన్ సాయిబాబానగర్‌లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు భాస్కర్‌రెడ్డి అధికారులను కోరారు. ఈ మేరకు సోమవారం వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ మాధవికి వినతిపత్రం సమర్పించారు. నిధులు మంజూరైనా కాంట్రాక్టర్ పనులు చేపట్టడంలో జాప్యం చేస్తున్నాడని తక్షణమే పనులు ప్రారంభించేలా చూడాలని కోరారు. దీంతో తప్పకుండా చర్యలు తీసుకుంటామని జీఎం ఆయనకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అంజిరెడ్డి బస్తీ ప్రధాన కార్యదర్శి గోపాల్, జాయింట్ సెక్రటరీ కృష్ణంరాజు, సరోజ, రమేశ్ పాల్గొన్నారు.



వాటర్ వర్క్స్ జీఎం మాధవికి వినతి పత్రం అందజేస్తున్న భాస్కర్‌రెడ్డి

విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

- యూఎస్‌ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు చంద్రకాంత్

షాపూర్‌నగర్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని యూఎస్‌ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు చంద్రకాంత్ ఆరోపించారు. కుత్బుల్లాపూర్, షాపూర్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలను యూఎస్‌ఎఫ్ఐ నాయకులు సోమవారం సందర్శించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలల వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోందని ఆరోపించారు. స్కాలర్‌షిప్, ఫీజు రియింబర్‌మెంట్స్ ఎందుకు విడుదల చేయడం లేదని ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో యూఎస్‌ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. యూఎస్‌ఎఫ్ఐ జిల్లా నాయకులు కృషి, గణేష్, సాయి పాల్గొన్నారు.



పాఠశాల ముందు నిరసన తెలుపుతున్న యూఎస్‌ఎఫ్ఐ నాయకులు

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

రాయదుర్గం, ఆగస్టు 11(ఆంధ్రజ్యోతి): మంజీరా డైమండ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 10 నుంచి 12 గంటల వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. జర్నలిస్టు కాలనీ, ఫైర్‌స్టేషన్, 60 అడుగుల రహదారి, గౌలిదొడ్డి ప్రభుత్వ పాఠశాల ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని వెల్లడించారు.


ఆదిత్యనగర్‌లో డ్రైనేజీ సమస్యలపై చర్చిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, అధికారులు

సమస్యల పరిష్కారానికి పెద్దపీట

హైదర్‌నగర్, ఆగస్టు 11(ఆంధ్రజ్యోతి): ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తున్నామని హైదర్‌నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని ఆదిత్యనగర్‌లో పర్యటించి డ్రైనేజీ సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. డ్రైనేజీ నీటితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకుని వాటర్ వర్క్స్ సిబ్బందితో కలిసి పర్యటిస్తున్నట్లు తెలిపారు. వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ ప్రియాంక, డ్రైనేజీ సూపర్‌వైజర్ నరేంద్ర, నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.


నాగలింగేశ్వరస్వామి దర్శనానికి వచ్చిన ఎర్రబెల్లి సతీష్‌రావు

నాగలింగేశ్వరస్వామికి రుద్రాభిషేకం

హైదర్‌నగర్, ఆగస్టు 11(ఆంధ్రజ్యోతి): శ్రావణ సోమవారం సందర్భంగా ఆల్విన్‌కాలనీ డివిజన్ దత్తాత్రేయ కాలనీలోని నాగలింగేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకం నిర్వహించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్‌రావు ఆలయానికి వచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నాగభూషణం, శ్రీనివాస్, యాదగిరి, దేవేందర్, రామకృష్ణ. నాగార్జున, కరుణాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కల్యాణ్, సాయిగౌడ్, మాధవరెడ్డి, రాజు, మున్నీర్, శ్రీకాంత్, లక్ష్మీ పాల్గొన్నారు.


బిందేశ్వర్ ప్రసాద్ మండల్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీసీ నాయకులు

బిందేశ్వర్ ప్రసాద్ మండల్‌కు నివాళి

గచ్చిబౌలి, ఆగస్టు 11(ఆంధ్రజ్యోతి): కేంద్ర బీసీ కమిషన్ మాజీ చైర్మన్ బిందేశ్వర్‌ప్రసాద్ మండల్ జయంతి వారోత్సవాలను శేరిలింగంపల్లి బీసీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక బీసీ నాయకుడు బేరి రామచంద్రయాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ నేత జగదీశ్వర్‌గౌడ్, ఎంబీసీ చైర్మన్ జైపాల్, కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీసీల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషిని వారు అభినందించారు. ఆయన చూపిన బాటలో యువత నడుచుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాదాపూర్, మియాపూర్, హఫీజ్‌పేట, చందానగర్ డివిజన్ల బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు

ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి

గచ్చిబౌలి, ఆగస్టు 11(ఆంధ్రజ్యోతి): దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన సమరయోధుల త్యాగాలను గుర్తుచేసుకుంటూ ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాలు ఎగురవేయాలని రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి కోరారు. సోమవారం మసీద్‌బండ కార్యాలయంలో బీజేపీ కన్వీనర్ రాఘవేందర్‌రావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. స్వాతంత్ర్య దినోత్సవం నాడు ప్రతి ఒక్కరూ జాతీయ జెండాను ఎగురవేయాలని కార్యకర్తలు, నాయకులకు పిలుపునిచ్చారు. నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్ పాల్గొన్నారు.


కూకట్‌పల్లి జడ్సీకి వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నేత రాఘవేంద్ర

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- కూకట్‌పల్లి జడ్సీ అపూర్వ్ చౌహాన్

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 11(ఆంధ్రజ్యోతి): ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ్‌చౌహాన్ అధికారులను ఆదేశించారు. జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 20 ఫిర్యాదులు అందాయి. అనంతరం అధికారులతో జడ్సీ సమావేశం నిర్వహించారు. ప్రజావాణిలో సమస్యలు పునరావృతం కాకుండా చూడాలని, పునరావృతమయ్యే ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన సమస్యలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి సంబంధిత విభాగాలకు బదిలీ చేశారు. అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి..

అల్లాపూర్, ఆగస్టు 11(ఆంధ్రజ్యోతి): మూసాపేట డివిజన్ మోతీనగర్ పరిధిలోని కబీర్‌నగర్ నాలా సమస్యను పరిష్కరించాలని కోరుతూ జడ్సీ కార్యాలయంలో కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ్‌చౌహాన్‌కు కాంగ్రెస్ నేత గోపిశెట్టి రాఘవేంద్ర సోమవారం వినతిపత్రం అందజేశారు. రాబోవు గణేష్ ఉత్సవాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చెట్ల కొమ్మల తొలగింపు, విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని కోరారు.

తీరనున్న ట్రాఫిక్ కష్టాలు..!

- లింగంపల్లి రైల్వే ఫ్లైవంతెన నిర్మాణంలో ముందడుగు
- డీపీఆర్‌ను ఆమోదించిన రైల్వే శాఖ
- ఇప్పటికే సర్వే పూర్తిచేసి మార్కింగ్ చేసిన అధికారులు
- త్వరలోనే ప్రారంభం కానున్న పనులు


రైల్వే ఫ్లైవంతెన నిర్మాణం జరిగే ప్రాంతం

చందానగర్, ఆగస్టు 11(ఆంధ్రజ్యోతి): లింగంపల్లి రైల్వే ఫ్లైవంతెన నిర్మాణానికి అడుగులు ముందుకు పడుతున్నాయి. జీహెచ్‌ఎంసీ తయారుచేసిన డీపీఆర్‌ను కేంద్రం ఆమోదించింది. రైల్వే శాఖకు చెల్లించాల్సిన బడ్జెట్‌ను కూడా చెల్లించారు. ఇక టెండర్ ప్రక్రియను పూర్తిచేసి నిర్మాణ పనులు ప్రారంభించాల్సి ఉంది. ఇటీవల జీహెచ్‌ఎంసీ రైల్వే శాఖకు రూ.1.58 కోట్లు చెల్లించారు. దీంతో ప్రస్తుతం ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జి సమీపంలో ఫ్లైవంతెనను నిర్మించనున్నారు. మరో నెల, రెండు నెలల్లో పనులు ప్రారంభం కానున్నాయని సంబంధిత అధికారులు


లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద ట్రాఫిక్ జామ్ దృశ్యం

చెబుతున్నారు. తొలగనున్న ఇబ్బందులు..

గత కొన్ని సంవత్సరాల నుంచి లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జితో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నపాటి వర్షానికే అండర్ బ్రిడ్జిలో నీరు చేరుతోంది. ఎగువ ప్రాంతమైన పాపిరెడ్డి కాలనీ చెరువు, చాకలివాని చెరువు అలుగులో నుంచి వరద నీరు వచ్చి అండర్ బ్రిడ్జిలో చేరుతుంది. దీంతో రాకపోకలు స్తంభించడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను పరిష్కరించేందుకు అధికారులు పలుమార్లు సమస్యను పరిశీలించారు. నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, సైబరాబాద్ కమిషనర్‌లతో పాటు పలువురు ఉన్నతాధికారులు ఇక్కడ పర్యటించి సమస్య తీవ్రతను పరిశీలించారు. ఈ క్రమంలో ఎట్టకేలకు ఫ్లైవంతెన నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేస్తోంది.

120 అడుగుల వెడల్పుతో..

గుల్‌మెహర్‌పార్క్ చౌరస్తా నుంచి తారానగర్ పోచమ్మ ఆలయం వరకు ఫ్లైవంతెన నిర్మాణం చేయనున్నారు. 120 అడుగుల వెడల్పుతో నిర్మించేందుకు ప్రణాళిక రూపొందించారు. ఇరువైపులా ఫుట్‌పాత్‌ల నిర్మాణం కూడా చేపట్టనున్నారు. ఫ్లైవంతెన నిర్మాణానికి రైల్వే శాఖ నుంచి అనుమతి లభించడం, రైల్వే శాఖకు జీహెచ్‌ఎంసీ బడ్జెట్‌ను చెల్లించడంతో వంతెనను నిర్మాణానికి ఉన్న అన్ని అడ్డంకులను అధిగమించేందుకు అధికారులు సన్నద్ధమయ్యారు. ఇప్పటికే తారానగర్ పోచమ్మ ఆలయం నుంచి గుల్‌మొహర్ పార్క్ చౌరస్తా వరకు 120 అడుగుల స్థలాన్ని సర్వే చేసి హద్దులను గుర్తించి మార్కింగ్ చేశారు. 234 మంది ఇళ్ల యజమానులకు అధికారులు నోటీసులు ఇచ్చారు. పనుల్లో కదలిక వచ్చిన నేపథ్యంలో ఫ్లైవంతెన నిర్మాణంతో ట్రాఫిక్ సమస్యకు చెక్ పడుతుందని వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అభివృద్ధిలో అగ్రగామిగా శేరిలింగంపల్లి

- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ
- రూ.24 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన


వెంకట్‌రెడ్డికాలనీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్లు రాగం నాగేందర్‌యాదవ్, హమీద్‌పటేల్

గచ్చిబౌలి, ఆగస్టు 11(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. సోమవారం కొండాపూర్ డివిజన్‌లో రూ.24 కోట్లతో చేపట్టనున్న సీసీ రోడ్లు, వరద నీటి కాల్వల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి సహకరిస్తున్నారని, ఫ్లైఓవర్లు, లింకు రోడ్ల నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయన్నారు. ప్రజలకు మౌలిక వసతుల కల్పన కోసం సీఎం రేవంత్‌రెడ్డి పరితపిస్తున్నారని, ప్రజలకు సుఖవంతమైన ప్రయాణం కోసం సీసీ రోడ్లు, వీధి దీపాలు వంటి సౌకర్యాలకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. పాపిరెడ్డికాలనీ, ఇంద్రానగర్, సుదర్శన్‌కాలనీ, భాగ్యలక్ష్మి కాలనీలలో సీసీ రోడ్ల పనులు చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. కొండాపూర్ రాజరాజేశ్వరి కాలనీ, ఓయూకాలనీ, పార్కు అవెన్యూ, హనీఫ్‌కాలనీ, ప్రేమ్‌నగర్ ఏ,బీ బ్లాక్స్, గచ్చిబౌలి, దుర్గంచెరువు గేటు వద్ద సాయినగర్, శిల్పాగార్డెన్ రోడ్డు, మారుతీనగర్, మసీద్‌బండలో పనులు ప్రారంభించారు. అధికారుల పర్యవేక్షణలో పనులు జరగాలని, నాణ్యత విషయంలో రాజీపడొద్దని ఆదేశించారు.

నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

రాయదుర్గం, ఆగస్టు 11(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి డివిజన్‌లో రూ.5.42 కోట్ల అభివృద్ధి పనులకు మంగళవారం శంకుస్థాపన చేయనున్నట్లు పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ తెలిపారు. డివిజన్ పరిధిలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేయనున్నట్లు పేర్కొన్నారు.

నిర్మాణ వ్యర్థాలతో నిండుతున్న రోడ్లు

- అధ్వానంగా ఎంఐజీకాలనీ ఫేజ్-1 రైల్వే ట్రాక్ అప్రోచ్ రోడ్డు
- ప్రతిపాదనలకే పరిమితమైన వాకింగ్ ట్రాక్ నిర్మాణం
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు


రోడ్డు పక్కనే వేసిన నిర్మాణ వ్యర్థాలు

భెల్‌కాలనీ, ఆగస్టు 11(ఆంధ్రజ్యోతి): కాలనీవాసులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని ప్రజాప్రతినిధులు ఇచ్చిన హామీలు మాటలకే పరిమితమయ్యాయి. భారతీనగర్ డివిజన్ భెల్ ఎంఐజీకాలనీ ఫేజ్ 1 రైల్వే ట్రాక్ అప్రోచ్ రోడ్డుకు ఆనుకుని చేపడతామన్న వాకింగ్ ట్రాక్ ప్రతిపాదనలకే పరిమితం కావడంతో ఆ ప్రాంగణమంతా చెత్తకుప్పలు, నిర్మాణ వ్యర్థాలతో నిండి ప్రమాదకరంగా మారింది. కాలనీలో జరుగుతున్న నిర్మాణాలు, రోడ్ల నిర్మాణాల కోసం జరిపిన తవ్వకాలు, తీసిన రాళ్లను రోడ్లపైనే వేస్తుండడంతో వాహనదారులకు ప్రాణ సంకటంగా మారింది. వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని తెలిసి కూడా వ్యర్థాలను ఇలా వేయడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణ వ్యర్థాల కింద పాములు, విషకీటకాలు చేరితే పాదచారుల ప్రాణాలకు సంకటంగా మారుతుందని వాపోతున్నారు.

వాకింగ్ ట్రాక్ నిర్మించాలి



కాలనీలోని ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న ప్రభుత్వ స్థలంలో వాకింగ్ ట్రాక్ నిర్మాణం చేపట్టి సుందరంగా తీర్చిదిద్దాలి. దీంతో ప్రమాదాలను నివారించడంతోపాటు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయొచ్చు. కాలనీలో సరైన వాకింగ్ ప్రాంగణం లేకపోవడంతో మహిళలు, వృద్ధులు, క్రీడాకారులు రోడ్లపైనే నడుస్తూ ప్రమాదాల బారిన పడుతున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని వాకింగ్ ట్రాక్ నిర్మాణం చేపట్టాలి.

- జి.మోహన్‌గౌడ్, మాజీ కౌన్సిలర్, ఎంఐజీకాలనీ



గచ్చిబౌలిలో వర్షంలో తడుస్తూనే రాకపోకలు సాగిస్తున్న ప్రజలు

మళ్లీ వర్షం.. ఇబ్బందులు పడిన ప్రజలు

రాయదుర్గం, ఆగస్టు 11(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో సోమవారం రాత్రి ఒక్కసారిగా వర్షం కురవడంతో రహదారులు జలమయమయ్యాయి. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మాదాపూర్, రాయదుర్గం, గచ్చిబౌలి ప్రాంతాల్లో రోడ్లు చెరువులను తలపించాయి. ఐకియా అండర్‌పాస్ నుంచి మైహోం డ్రైవ్య టవర్ మీదుగా బయోడైవర్సిటీ కూడలి వరకు ట్రాఫిక్ స్తంభించింది. మాదాపూర్, హైటెక్‌సిటీ, నెక్టార్ గార్డెన్స్, టీహబ్, కొండాపూర్, రాయదుర్గం ప్రాంతాల్లో ట్రాఫిక్ నెమ్మదిగా సాగింది. ట్రాఫిక్ పోలీసులు రంగంలోకి దిగి చర్యలు చేపట్టారు. రోడ్లపై భారీగా వరద నీరు చేరడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. గచ్చిబౌలి-లింగంపల్లి, గుల్‌మొహర్ పార్కు రహదారుల్లో ట్రాఫిక్ స్తంభించింది.


రోడ్డుపై నిలిచిన వర్షం నీరు

నిర్మాణ పనుల్లో వేగం పెంచండి

- కార్పొరేటర్ నర్సింహయాదవ్


మహేందర్‌రెడ్డిని సత్కరిస్తున్న కార్పొరేటర్

కూకట్‌పల్లి, ఆగస్టు 11(ఆంధ్రజ్యోతి): కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనుల్లో వేగం పెంచి త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఓల్డ్‌బోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహాయాదవ్ అధికారులకు సూచించారు. సోమవారం సిండికేట్ కాలనీలో జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి కార్పొరేటర్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రాధాన్యత క్రమంలో కాలనీలోని అన్ని సమస్యలు పరిష్కరిస్తామన్నారు. కాలనీలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకరాఆవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ ఆశ, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహేందర్‌కు సన్మానం..

ఓల్డుబోయినపల్లికి చెందిన గుర్రం మహేందర్‌రెడ్డి జింఖానా గ్రౌండ్‌లో 3 కిలోమీటర్ల వాకింగ్‌లో బంగారు పతకం సాధించారు. ఈ సందర్భంగా ఆయనను కార్పొరేటర్ సోమవారం అభినందించి సత్కరించారు. ఆరోగ్యంగా ఉండాలంటే వ్యాయామం తప్పనిసరి అని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ వాకింగ్, రన్నింగ్, యోగా చేయాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు జంగయ్య, పెంటయ్య, యాదగిరి, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు కిరణ్‌కుమార్, సిద్ధిరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణ మందులు పంపిణీ

హైదర్‌నగర్, ఆగస్టు 11(ఆంధ్రజ్యోతి): జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ ప్రభుత్వ పాఠశాలలో సోమవారం నులిపురుగుల నివారణ మాత్రలు ఉచితంగా అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ వైద్య సిబ్బందితో కలిసి విద్యార్థులకు మందులు వేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. నులిపురుగులు చాలా ప్రమాదకరమైనవని, పిల్లలు పరిశుభ్రమైన ప్రదేశాల్లో ఎక్కువగా ఆటలు ఆడటం, మల విసర్జన ద్వారా నులి పురుగులు వ్యాప్తిచెందే అవకాశాలు ఉన్నాయన్నారు. నులిపురుగుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అదేవిధంగా భోజనం చేసే ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, పరిశుభ్రమైన నీటిని తాగాలని ఆయన సూచించారు. పిల్లలందరూ వైద్య నిపుణులు, ఉపాధ్యాయులు చెప్పినవి పాటించి ఆరోగ్యంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, పోశెట్టిగౌడ్, గుడ్ల శ్రీనివాస్, డాక్టర్లు డి.మౌనిక, సజిలీల, కృష్ణవేణి, సంతోషి, రాజ్యలక్ష్మి, శశిరేఖ, పాఠశాల ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న ఉపకమిషనర్ శశిరేఖ, అధికారులు

ప్రజావాణికి 10 ఫిర్యాదులు

చందానగర్, ఆగస్టు 11(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని చందానగర్ సర్కిల్ ఉపకమిషనర్ శశిరేఖ సూచించారు. సర్కిల్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. టౌన్‌ప్లానింగ్‌కు 5, ఇంజనీరింగ్ విభాగానికి 4, శానిటేషన్‌కు 1 చొప్పున వచ్చిన ఫిర్యాదులను ఆమె స్వీకరించారు. కార్యక్రమంలో ఏసీపీ నాగిరెడ్డితో పాటు పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.


విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలి

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆకాంక్షించారు. పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో దివ్యాంగులకు నిర్వహించిన పోటీల్లో బాలాజీనగర్‌కు చెందిన విద్యార్థులు పవన్‌కల్యాణ్, ప్రేమ్‌కుమార్, సురేందర్‌లు పరుగుపందెంలో వెండి, కాంస్య పతకాలు సాధించారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారికి కృష్ణారావు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దివ్యాంగులనైప్పటికీ మనోధైర్యంతో పోటీల్లో పాల్గొని పతకాలు సాధించడం గొప్ప విషయమని కొనియాడారు. క్రీడాకారుల కోసం కూకట్‌పల్లిలో ఇండోర్ కోర్టులు, పలు ఆట స్థలాలు ఏర్పాటు చేశామని చెప్పారు. క్రీడాకారులు వాటిని సద్వినియోగం చేసుకుని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని అన్నారు. చదువుల్లోనూ బాగా రాణించి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఎమ్మెల్యే విద్యార్థులకు సూచించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత..

ఫతేనగర్ డివిజన్‌కు చెందిన కోవూరు రాజేశ్‌కుమార్‌కు మంజూరైన రూ.3లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కృష్ణారావు అందజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరూ సీఎంఆర్ఎఫ్ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

అగ్ని ప్రమాదం.. తప్పిన ముప్పు

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ మూడోఫేజ్‌లోని ఎంఐజీ బ్లాక్‌లో సోమవారం మధ్యాహ్నం విద్యుత్ మీటర్ నుంచి మంటలు చెలరేగాయి. దీంతో ఒక్కసారిగా ఆ ప్రాంతంలో ఉన్న వారు బయటకు పరుగులు తీశారు. అప్రమత్తమైన సిబ్బంది అగ్నిమాపక యంత్రం ద్వారా డ్రై పౌడర్ స్ప్రే చేసి మంటలను ఆర్పివేశారు. ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

వ్యక్తి మెడపై కత్తితో దాడి చేసిన యువకుడి అరెస్ట్

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 11(ఆంధ్రజ్యోతి): లవర్ విషయంలో బతావల్ బర్ధన్ మెడపై బ్లేడ్‌తో కోసి పరారైన యువకుడిని సోమవారం కూకట్‌పల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. మూసాపేట్ జనతానగర్‌లో బతవల్ బర్ధన్ మెడపై భాస్కర్ అలియాస్ బోస్ బ్లేడ్‌తో గాయపరిచిన విషయం తెలిసిందే. ఈ కేసును పోలీసులు సీరియస్‌గా తీసుకున్నారు. నిజాంపేట్‌లో ఉండే ఆయన నివాసానికి వెళ్లి భాస్కర్‌ను సోమవారం పోలీసులు అరెస్ట్ చేశారు. తన లవర్‌తో బర్ధన్ సన్నిహితంగా ఉండడాన్ని తట్టుకోలేక ఆక్రోశంలో బ్లేడ్‌తో అతని మెడను కోసినట్లు పోలీసుల విచారణలో చేసిన తప్పును ఒప్పుకున్నాడు. నిందితుడిని కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించినట్టు ఎస్‌హెచ్‌వో కేవీ సుబ్బారావు తెలిపారు. ప్రస్తుతం బర్ధన్ ఆరోగ్య పరిస్థితి బాగానే ఉందని పోలీసులు చెప్పారు.

మేము ఉన్నామంటూ..

- సమస్య పరిష్కరించిన మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు
- బాచుపల్లి ఫ్లైఓవర్ వద్ద పనులకు శ్రీకారం
- పట్టించుకోని హెచ్ఎండీఏ, మున్సిపల్ అధికారులు
- వాహనదారులకు తాత్కాలికంగా తప్పిన తిప్పలు

నిజాంపేట్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): ఎట్టకేలకు బాచుపల్లి ఫ్లై ఓవర్ వద్ద తాత్కాలిక పనులకు శ్రీకారం చుట్టారు. బాచుపల్లి సిగ్నల్ చౌరస్తా నుంచి అటు గండిమైసమ్మ, ఇటు మియాపూర్‌కు వెళ్లే రోడ్డులో ఏర్పడిన గుంతలను మియాపూర్ ట్రాఫిక్ సీఐ ప్రశాంత్, ట్రాఫిక్ ఎస్ఐ విఠల్‌రెడ్డి, ట్రాఫిక్ సిబ్బందితో పాటు టిప్పర్లతో కంకర, డస్ట్ తరలించి ఎట్టకేలకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. ఈ రోడ్డులో కొనసాగుతున్న ఫ్లైఓవర్ పనుల కారణంగా రోడ్డుకు ఇరువైపులా రోడ్డు చిన్నగా మారడంతో పాటు రోడ్డుపై లోతైన గుంతలు ఏర్పడి వాహనదారులు నరకం చూస్తున్నారు. ఏ మాత్రం వర్షం వచ్చినా ఆ గుంతల్లో నీరు నిలిచి మరింత ప్రమాదకరంగా మారింది. గత 15 రోజుల క్రితం కురిసిన భారీ వర్షం కారణంగా కార్లు రోడ్డు పక్కనున్న గుంతల్లోకి దూసుకెళ్లడం వంటి ప్రమాదాలు నిత్యం జరుగుతూనే ఉన్నాయి. అయినా ఎప్పటికప్పుడు మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు వీటిని పరిశీలిస్తూ, నిత్యం ట్రాఫిక్‌ను కంట్రోల్ చేస్తూనే ఉన్నారు. రోడ్డు మరమ్మతుల బాధ్యతలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి, వాహనదారులకు ఇబ్బంది కలుగకుండా చూడాల్సిన హెచ్ఎండీఏ, మున్సిపల్ అధికారులు తమకేమీ తెలియదన్నట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎట్టకేలకు ట్రాఫిక్ పోలీసులు సోమవారం కొంతమేర పెద్ద గుంతలను పూడ్చి, తాత్కాలిక మరమ్మతులు చేయించారు.


రోడ్డు మధ్యలో పగిలిన డ్రైనేజీ పైప్‌లైన్‌కు అడ్డుగా డివైడర్ దిమ్మె ఏర్పాటు


బాచుపల్లి ఫ్లైఓవర్ వద్ద గుంతలకు తాత్కాలిక మరమ్మతులు చేయిస్తున్న మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు

ఎన్నిసార్లు చెప్పినా అధికారులు పట్టించుకోలేదు..



బాచుపల్లి సిగ్నల్ చౌరస్తా వద్ద ఉన్న డ్రైనేజీ పైప్ లైన్ పగిలి దాదాపు రెండు నెలలు అవుతుంది. ఒక పక్క ట్రాఫిక్, మరో పక్క రోడ్డుపై ఏర్పడిన గుంతలు, వాటికి తోడు సిగ్నల్ చౌరస్తా మధ్యలోనే రోడ్డుపై డ్రైనేజీ పైప్‌లైన్ పగిలి పోయింది. ఈ విషయమై కార్పొరేషన్‌తో పాటు ఇతర అధికారులకు దాదాపు 10 సార్లు కాల్ చేసి చెప్పినా లాభం లేకపోయింది. అయినా గుంతలను పూడ్చి, ట్రాఫిక్‌ను కంట్రోల్ చేస్తున్నా. కార్పొరేషన్ అధికారులు ఈ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడంలో ముందుకు రావడం లేదు.

- ప్రశాంత్, మియాపూర్ ట్రాఫిక్ సీఐ


ప్రజావాణిలో డీసీకి సమస్యను వివరిస్తున్న సుభాష్‌నగర్ డివిజన్ వాసులు

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

ప్రజావాణిలో ఉప కమిషనర్ నర్సింహా

కుత్బుల్లాపూర్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి) : ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉప కమిషనర్ నర్సింహ అన్నారు. సోమవారం జరిగిన ప్రజావాణిలో ప్రజల నుంచి 11 ఫిర్యాదులు వచ్చాయని ఆయన తెలిపారు. ఇంజినీరింగ్ విభాగానికి 7, యూబీడీ విభాగానికి 2, పారిశుద్ధ్యం, విద్యుత్ విభాగాలకు ఒక్కో ఫిర్యాదు వచ్చిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పలు ప్రాంతాల్లో సీసీ రోడ్లు వేయాలని, పారిశుద్ధ్యం, విద్యుత్, ఇతర ఫిర్యాదులను పరిశీలించి అన్ని విభాగాల అధికారులను సమన్వయం చేసుకుని ప్రతీ సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తామని వెల్లడించారు. ఇదిలా ఉండగా గాజులరామారం సర్కిల్‌లో జరిగిన ప్రజావాణిలో ఒక్క దరఖాస్తు వచ్చినట్లు డీసీ మల్లారెడ్డి తెలిపారు.

పార్కును బాగు చేయాలి

జీడిమెట్ల, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): అధ్వానంగా ఉన్న పార్కును బాగు చేయాలని కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయంలో ప్రజావాణిలో ఎస్ఆర్‌నాయక్ నగర్ కాలనీ వాసులు డీసీ నర్సింహాకు వినతి పత్రం జేశారు. కాలనీలోని పోచమ్మ గుడి పరిధిలో ఉన్న జీహెచ్ఎంసీ పార్కులో పిల్లలు ఆడుకునే వస్తువులను గుర్తు తెలియని వ్యక్తులు తీసి వేయడంతో అవి నిరుపయోగంగా ఉన్నాయని, పార్కులో పిచ్చి మొక్కలు మొలిచాయని డీసీకి వివరించారు. అలాగే పార్కులో విద్యుత్ దీపాలు లేక పోవడం వల్ల రాత్రి వేళల్లో ఆకతాయిలు అక్కడ తిష్ట వేసి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఈ పార్కును పట్టించుకోకుంటే కబ్జాకు గురయ్యే ప్రమాదం ఉందని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ మాజీ అధ్యక్షుడు ఏవీఎస్ చారీ, ప్రభాకర్ , పొన్నాడ శ్రీనివాస్‌బాబు, కిష్టకిషోర్ పాల్గొన్నారు.

ప్రజావాణిలో 11 ఫిర్యాదులు

పేట్‌బషీరాబాద్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి) : రంగారెడ్డినగర్ డివిజన్‌లోని ఏపీహెచ్‌బి కాలనీ, జలమండలి కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో కుత్బుల్లాపూర్‌కు చెందిన పలు కాలనీల వాసులు 11 ఫిర్యాదులను అధికారులకు అందజేశారు. నీళ్ల రావడం లేదని, బిల్లు ఎక్కువగా వస్తుందని, కొత్తగా డ్రైనేజీ పైప్‌లైన్ వేయాలని, నూతన కనెక్షన్‌లు కావాలని. మురుగు నీరు పొంగుతుందని జలమండలి జీఎం మాధవికి వారు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ఈ ఫిర్యాదులను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో జలమండలి డీజీఎంలు, మేనేజర్లు పాల్గొన్నారు.

డ్రైనేజీ పనులు త్వరగా పూర్తిచేయండి


వాటర్ వర్క్స్ జీఎం మాధవికి వినతి పత్రం అందిస్తున్న భాస్కర్‌రెడ్డి

జీడిమెట్ల, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ సుభాష్‌నగర్ డివిజన్ సాయిబాబానగర్‌లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను వేగవంతంగా పూర్తిచేసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు భాస్కర్‌రెడ్డి వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ మాధవికి వినతి పత్రం సమర్పించారు. నిధులు మంజూరైనా కాంట్రాక్టర్ పనులు చేపట్టడంలో జాప్యం చేస్తున్నాడని తక్షణమే పనులు ప్రారంభించేలా చూడాలని కోరారు. దీంతో తప్పకుండా చర్యలు తీసుకుంటామని జీఎం ఆయనకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అంజిరెడ్డి బస్తీ ప్రధాన కార్యదర్శి పి.గోపాల్, జాయింట్ సెక్రెటరీ కృష్ణంరాజు, సరోజ, రమేష్ పాల్గొన్నారు.

దోమలు వ్యాప్తిచెందకుండా స్పెషల్ డ్రైవ్


కళావతినగర్‌లో దోమల నివారణ పనులను పరిశీలిస్తున్న డీసీ మల్లారెడ్డి

కుత్బుల్లాపూర్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి) : వర్షాకాలం కావడంతో దోమలు వృద్ధి చెందకుండా గాజులరామారం సర్కిల్ అధికారులు ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తున్నారు. గాజులరామారం, జగద్గిరిగుట్ట, చింతల్, సూరారం డివిజన్‌లలో యాంటీ లార్వా యాక్టివిస్ట్‌తో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. 55 వేలకు పైగా నివాసాలుండగా ఏఈ పర్యవేక్షణలో ఒక యాంటీ లార్వా యాక్టివిస్ట్, 58 మంది ఫీల్డ్ అసిస్టెంట్‌లతో క్రమం తప్పకుండా బస్తీలు, కాలనీలలో డ్రైవ్ నిర్వహిస్తూ దోమలు పెరగకుండా చేస్తున్నారు. సోమవారం చింతల్, సూరారం డివిజన్‌లలో సిబ్బంది పనితీరును ఉప కమిషనర్ మల్లారెడ్డి పర్యవేక్షించి విధి విధానాలను వారికి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల నివారణ కోసం ఫ్రైడే, డ్రైడేల ద్వారా ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. ప్రతీ సోమవారం ఇండ్ల పరిసరాలలో వాటర్ ట్యాంక్‌లు, నీటి నిల్వ ప్రాంతాల్లో నివారణ మందులను చల్లిస్తున్నామని తెలిపారు. ఖాళీ కొబ్బరి బోండాలు, టైర్లు, మూలన ఉన్న కూలర్లను శుభ్రం చేయిస్తున్నామని, ప్రతీ ఒక్కరు నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని ప్రజలకు సూచించారు.

అంతర్గత రోడ్లు బురద మయం



రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో గాజులరామారం, బాలయ్యనగర్, రావినారాయణరెడ్డి నగర్‌లో ఉన్న అంతర్గత రోడ్లు అధ్వానంగా మారి ఎక్కడ చూసినా బురద మయంగా తయారైంది. దీంతో కాలనీల్లోకి వెళ్లేందుకు స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ బురద వల్ల ద్విచక్ర వాహనదారులు జారి పడుతున్నారని, అధికారులు స్పందించి అంతర్గత రోడ్డుల్లో మట్టి పోసి వాహనాలు వెళ్లేందుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

- గాజులరామారం, (ఆంధ్రజ్యోతి)



జాతీయ నులిపురుగుల నివారణా దినోత్సవం

జాతీయ నులిపురుగుల నివారణా దినోత్సవం సందర్భంగా కుత్బుల్లాపూర్‌లోని సత్‌జ్ఞాన్ హైస్కూల్లో కుత్బుల్లాపూర్ ప్రైమరీ హెల్త్ సెంటర్ సిబ్బంది, స్కూల్ కరస్పాండెంట్ లయన్ చింతల మల్లేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నులిపురుగుల మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

- కుత్బుల్లాపూర్, (ఆంధ్రజ్యోతి)

ఆక్రమణదారులపై చర్యలు తీసుకోండి

- ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్‌కు బీజేపీ నాయకుల వినతి

దుండిగల్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): మాజీ మంత్రి మల్లారెడ్డి, ప్రణీత్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ వారు అడ్డగోలుగా ప్రభుత్వ భూములు, చెరువులను ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని నిజాంపేట్ కార్పొరేషన్ బీజేపీ మాజీ అధ్యక్షుడు ఆకుల సతీష్ ఆరోపించారు. వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన దుండిగల్ బీజేపీ నాయకుడు ఎంబరి అంజనేయులు స్థానిక బీజేపీ నాయకులతో కలిసి మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో సోమవారం అడిషనల్ కలెక్టర్ రాధికా గుప్తకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సర్వేనెంబరు 151, 179లో ఫాక్స్ సాగర్ చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లోని ఏ-61, ఏ-64ల్లో అక్రమ అనుమతులు పొందడమే కాకుండా విచ్చలవిడిగా నిర్మాణాలు చేపట్టారన్నారు. అదే విధంగా దుండిగల్ మున్సిపల్ గాగిల్లాపూర్‌లో ప్రణీత్ ప్రణవ్ గ్రోవ్ కన్‌స్ట్రక్షన్ ఎండీ ఉస్మాన్‌కుంట ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లను ఆక్రమించి, నిర్మించిన 8 అక్రమ విల్లాలపై కూడా చర్యలు తీసుకోవాలన్నారు. సర్వేనెంబరు 214లో రూ.50 కోట్ల విలువ చేసే రెండెకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించి 18 విల్లాల నిర్మాణం, అక్రమరోడ్డు నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంలో మున్సిపల్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవడం లేదని అడిషనల్ కలెక్టర్‌ను కోరారు. ఈ తతంగం అంతా గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అక్కడ మల్లారెడ్డి, ఇక్కడ ప్రణీత్ కన్‌స్ట్రషన్ వారు అప్పుడు అధికారాన్ని అడ్డం పెట్టుకొని చెలరేగారని దీనిపై సమగ్రవిచారణ జరిపించి, ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని కోరారు. వీటిపై జాయింట్ సర్వే చేసి, ఈ ఆక్రమణలకు సహకరించిన అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.


అడిషనల్ కలెక్టర్ రాధికా గుప్తకు ఫిర్యాదు చేస్తున్న ఆకుల సతీష్, అంజనేయులు

గంజాయి మొక్కను పెంచుతున్న వ్యక్తి అరెస్ట్

నిజాంపేట్, ఆగస్టు11 (ఆంధ్రజ్యోతి): నిషేధిత గంజాయి మొక్కను ఇంటి ఆవరణలో పెంచుతున్న వ్యక్తిపై బాచుపల్లి పోలీసులు కేసునమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. బాచుపల్లి ప్రాంతంలోని రాజీవ్‌గాంధీనగర్‌లో సంవత్సర కాలంగా నివాసముంటున్న మోంచజ్యోతి బోనియా (43) ప్రెస్టన్ ఫెసిలిటీ ప్రైవేట్ ఇండియా లిమిటెడ్‌లో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. మూడేళ్లుగా గంజాయి తాగటానికి బోనియా అలవాటు పడ్డాడు. గంజాయి మొక్కను తన ఇంటి ఆవరణలోనే పెంచి దానిని సేవిస్తున్నాడు. స్థానికులు బాచుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు దాడులు నిర్వహించి ఆరడుగుల గంజా మొక్కను స్వాధీనం చేసుకున్నారు. మోంచజ్యోతిబోనియాను పోలీసులు అరెస్ట్ చేసి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


మోంచజ్యోతి ఇంటి ఆవరణలో పెంచుతున్న గంజా మొక్క


శిక్షణా కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మాజీ కార్పొరేటర్ జి.సురేష్‌రెడ్డి

అన్ని రంగాల్లో మహిళలు ముందుండాలి

జీడిమెట్ల, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): సమాజంలో అన్ని రంగాల్లో మహిళలు ముందున్నప్పుడే సమాజం పురోగతి చెందుతుందని మాజీ కార్పొరేటర్ జి.సురేష్‌రెడ్డి అన్నారు. సూరారం కాలనీ సుందర్‌నగర్‌లోని సీతారామయ్య నర్సింగ్ కాలేజ్ లో నిర్వహించిన మహిళా ఎంపవర్‌మెంట్ డెవలప్‌మెంట్ శిక్షణా కార్యాలయా న్ని సురేష్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో ముందుండాలన్నారు. ఓ మహిళ ఆర్థికంగా పురోగతి సాధించినప్పుడే ఆ కుటుంబ ఎంతో ముందుకు సాగుతుందన్నారు. ప్రతీ ఒక్కరు అన్ని రంగాలలో నిలబడటానికి ధైర్యంగా ముందుకు సాగాలని కోరారు. మహిళా సాధికారతకు పాటుపడుతున్న సీతారామయ్య నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ దాక్షాయినికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తులు చేసుకోండి

షాపూర్‌నగర్, ఆగస్టు 11(ఆంధ్రజ్యోతి): అర్హులైన లబ్ధిదారులకు రెండు లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు సోమవారం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ పంపిణీ చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్‌నగర్‌లోని తన నివాసం వద్ద జరిగిన కార్యక్రమంలో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన అవుటి శరణప్ప, ఎంఏ. వాజీద్, గోగ్గుల పార్వతి, కొండవీటి వెంకటేశ్వర్‌రావు, పింకి వనంలు గతంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎం సహాయనిధి కింద దరఖాస్తు చేసుకొన్నారు. వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను శ్రీశైలంగౌడ్ అందజేశారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలు సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయం పేదలకు కొండంత భరోసాగా మారిందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన ద్వారా బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలుస్తుందని కొనియాడారు. ప్రజాపాలనలో పేద, మధ్యతరగతి ప్రజలకు సిఎం, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆధ్వర్యంలో కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యానికి అయిన ఖర్చులు సిఎంఆర్ఎఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో లబ్ధిదారులు, నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


లబ్ధిదారులకు ఎల్ఓసీ చెక్కులను అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే శ్రీశైలంగౌడ్

శ్మశాన వాటికల్లో వసతులు కల్పించండి


డీఈ విశాలాక్షికి వినతిపత్రం అందజేస్తున్న పుప్పాల భాస్కర్

కుత్బుల్లాపూర్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి) : శ్మశాన వాటికల్లో మౌలిక వసతులు కల్పించాలని బీఆర్ఎస్ పార్టీ సూరారం డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్ కోరారు. సోమవారం గాజులరామారం సర్కిల్ కార్యాలయంలో ఉప కమిషనర్ మల్లారెడ్డి, డీఈ విశాలాక్షిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాతినగర్‌లోని హిందూ శ్మశానం, మార్కండేయనగర్‌లోని ముస్లీం శ్మశాన వాటికల్లో అసంపూర్తిగా నిలిపివేసిన పనులను పూర్తి చేయాలని, అక్కడికి వచ్చే ప్రజలు పడుతున్న ఇబ్బందులను వివరించామన్నారు. ఇందుకు అధికారులు సానుకూలంగా స్పందించి త్వరలోనే పరిష్కరిస్తామని హామీనిచ్చినట్లు తెలిపారు.

రక్షణ కంచెలేవీ..?

గాజులరామారం, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి) : ట్రాన్స్ ఫార్మర్ల చుట్టూ రక్షణ కంచెలు లేక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. గాజులరామారం డివిజన్‌లోని మహాదేవపురం చౌరస్తా, దేవేందర్‌నగర్, పోచమ్మ బస్తీ, రావినారాయణరెడ్డి నగర్, కమలమ్మనగర్‌ల్లో ఉన్న ట్రాన్స్ ఫార్మర్ల చుట్టూ కంచె లేక ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. విద్యుత్ అధికారులకు పలువురు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, అధికారుల నిర్లక్ష్యం ప్రజలు ప్రాణాలు మీదకు వచ్చే టట్టు ఉందని వారితీరుపై పలువురు మండిపడుతున్నారు. గతంలో ఓ ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ ఏపుగా పెరిగిన గడ్డిని తినేందుకు వచ్చిన మేకలు, విద్యుత్ షాక్‌తో మరణించిన సంఘటనలు ఉన్నాయని, మహాదేవపురం కాలనీ వాసులు తెలుపుతున్నారు. కురుస్తున్న వర్షాలకు ట్రాన్స్ ఫార్మర్ల చుట్టూ ఉన్న విద్యుత్ వైర్లు చేతికి అందే అంత ఎత్తు ఉండడం వల్ల భూమికి ఎర్త్ వస్తుందని స్థానికులు చెబుతున్నారు. అధికారులు స్పందించి, ప్రమాదకరంగా ఉన్న వైర్లను సరిచేసి, ట్రాన్స్ ఫార్మర్ల చుట్టూ కంచెను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.


మహాదేవపురం చౌరస్తాలో ప్రమాదకరంగా ట్రాన్స్ ఫార్మర్లు


సర్వీస్ రోడ్డులో కంకర పరచి నెలలు గడుస్తున్నా పట్టించుకోని కాంట్రాక్టర్లు

కంకర పరిచారు.. రోడ్డు మరిచారు

పేట్‌బషీరాబాద్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి) : జాతీయ రహదారి పక్కనే గల సర్వీస్ రోడ్డులో కంకర పరచి నెలలు గడుస్తున్నాయి. సర్వీస్ రోడ్డులో నాలుగు చక్రాలు, ద్విచక్ర వాహనాలు వెళుతున్నప్పుడు కంకరరాళ్ళు ఎగిరి వచ్చి, ప్రయాణికులకు గాయాలవుతున్నాయి. రోడ్డు వేస్తునట్టుగా తవ్వారు కానీ, కంకర పరచి నెలలు గడుస్తున్నా, ఆస్పతికి, ఆ ప్రాంతంలోని షాపింగ్ మాల్స్ కు వచ్చే వారు మాత్రం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారుల అలసత్వం, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతోనే పనులు నత్తనడకన సాగుతున్నాయని విమర్శ లు వస్తున్నాయి. అధికారులు స్పందించి రోడ్డును వేయాలని పలువురు కోరుతున్నారు.

'విద్యాసంస్థల సమస్యలు పరిష్కరించండి'


పాఠశాల ఎదుట నిరసన తెలుపుతున్న యూఎస్ఎఫ్ఐ

షాపూర్‌నగర్, ఆగస్టు 11(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని యూఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ఎం.చంద్రకాంత్ అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్, షాపూర్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలను యూఎస్ఎఫ్ఐ నాయకులు సందర్శించి విద్యార్థులను సమస్యలడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలల వద్ద వారు నిరసన తెలియజేశారు. అనంతరం చంద్రకాంత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 18నెలలు కావస్తున్నా ఇంతవరకు స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయలేదని అన్నారు. ఒకపక్క స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఎంతోమంది పేద మధ్యతరగతి విద్యార్థులు ఫీజులు చెల్లించలేక, ప్రైవేట్ కళాశాలల్లో చదవలేక, రీయింబర్స్‌మెంట్ పైనే ఆధారపడి చదువు కొనసాగిస్తున్నారు. కానీ ప్రభుత్వం మాత్రం వాటిని విడుదల చేయకుండా వీరి జీవితాలతో చెలగాటమాడుతుందని మండిపడ్డారు. మరోవైపు పెండింగ్‌లో ఉన్న ఫీజులు చెల్లించకపోవడంతో విద్యాసంస్థల యాజమాన్యం బకాయిలు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామనడంతో పైకోర్సుల్లో చేరేందుకు విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. పేదవిద్యార్థులను విద్యకు దూరం చేసేవిధంగా రాష్ట్రప్రభుత్వం వ్యవహరిస్తుందని దీనిపై తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇప్పటికైనా విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలని లేనిపక్షంలో రానున్నరోజుల్లో పెద్దఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కృషి, గణేష్, సాయిలు పాల్గొన్నారు.


వసంత విహార్ పార్కు పక్కనే పడవేసిన వ్యర్థాలు

ఎక్కడ పడితే అక్కడ.. వదిలేస్తే ఎలా?

పేట్‌బషీరాబాద్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి) : జీడిమెట్ల డివిజన్‌లోని వసంత విహార్ పార్కు పక్కనే తొలగించిన గడ్డిని, మట్టిని, వ్యర్థాలను అక్కడ పడవేయడం, జాతీయ రహదారి నుంచి పైప్‌లైన్ రోడ్డు పక్కనే పాదచారులు నడిచే ఫుట్‌పాత్‌పై చెట్టు కొమ్మలను తొలగించి వేశారు. దీంతో పార్కులో ఉదయం, సాయంత్రం వేళల్లో వాకింగ్ చేసే పలువురు, ఫుట్‌పాత్‌పై వాకింగ్ చేసే వారు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పార్కు పక్కన వ్యర్థాలను పడవేసి, నెలలు గడుస్తున్నా అధికారులు తరలించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పాదచారులు నడిచే ఫుట్‌పాత్‌పై వేసిన చెట్టు కొమ్మలను తొలగించాలని పలువురు కోరుతున్నారు.


ఫుట్‌పాత్‌పై వేసిన చెట్టు కొమ్మలు

ఈ వీధిలైట్లు వెలిగేదెప్పుడో..?

షాపూర్‌నగర్, ఆగస్టు 11 (ఆంధ్రజ్యోతి): చీకటి పడినా వీధి లైట్లు వెలగకపోవడంతో వీధిలో చిమ్మచీకట్లు అలుముకోవడంతో పాదచారులు, వాహనదారులు అవస్థలు పడుతున్నారు. గాజులరామారం డివిజన్ హెచ్ఏఎల్‌కాలనీ 7వ రోడ్డులో వీధిలైట్లు పాడైపోయి వారం రోజులుగా వెలగకపోవడంతో ఈ ప్రాంతం అంతా అంధకారం అలుముకొని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వీధిలైట్ల మరమ్మతులు చేపట్టే అధికారులు, సిబ్బంది నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతోనే వీధిలైట్లు వెలగడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.


గాజులరామారం హెచ్ఏఎల్‌కాలనీలో వారం రోజులుగా వెలగని లైట్లు